పత్రికాప్రకటన కాకినాడ, 4.7.2019

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్య సాహసాలు, త్యాగనిరతి యువతకు స్ఫూర్తిదాయక ఆదర్శాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలిపారు.

గురువారం అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వీటిలో భాగంగా ఉదయం స్థానిక నాగమల్లి తోట జంక్షన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆయన పూల మాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే హాజరైన విద్యార్థులకు చాక్లెట్లు పంచి, స్ఫూర్తి దాయకమైన అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చదవాలని కోరారు. పరాయి పాలకుల దోపిడీ, దమనకాండల నుండి విముక్తి కొరకు గిరిజనులను చైతన్యపరచి అల్లూరి సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో అపూర్వ ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అమర వీరుడు సీతారామరాజుతో తూర్పు గోదావరి జిల్లాకు విడదీయని అనుబంధం ఉందని, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరంలో ఆయన నడయాడిన ప్రాంతాలను భావి తరాలకు స్ఫూర్తిదాయకమైన చారిత్రిక ప్రదేశాలుగా ప్రతి ఒక్కరూ పరిరక్షించు కోవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, కాకినాడ ఆర్డిఓ బి.రాజకుమారి, సెట్రాజ్ సిఈఓ ఎస్.మల్లిబాబు, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, పలువులు జిల్లా అధికారులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు అలంకరించి అంజలి ఘటించారు.-

<u>రక్తదాన శిభిరం ప్రారంభం</u> - అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పురస్కరించి క్షత్రియ పరిషత్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ లోని క్షత్రియ కళాపరిషత్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం అందించిన దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే రోటరీ గోల్డెన్ జూబ్లీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణ, చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన రోటరీ క్లబ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. శిబిరాన్ని దాతలు 150 యూనిట్ల రక్తాన్ని రక్తనిధికి అందించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ అధ్యకులు డి.ఎ.ఎస్.వర్మ, కార్యదర్శి కె.నారాయణరాజు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా.వి.ఎస్.సతీష్, కార్యదర్శి అజైరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ టి.వి.బాలకృష్ణ, సభ్యులు డా.వాడ్రేవు రవి, డా.అశోక్ రాజు, డా.కిరణ్ వర్మ, డా.ఎ.వి.రామారావు, పిఆర్ఓ యాతగిరి పరశురామ్, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ పెదగాడి వెంకటరమణ, వైద్యాధికారి డా.పి.కామరాజు, సెక్రటరి ధనసాగర్ ప్రసాద్, మాజీ శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు, మాజీ ఈబిసి కార్పోరేషన్ చైర్మన్ చైతన్యరాజు తదితరులు పాల్గొన్నారు.

<u>కలక్టరేట్ లో అల్లూరి జయంతి వేడుకలు:</u> అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుక పురస్కరించి అధికారిక వేడకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ మురళీధరరెడ్డి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎం.వి.గోవిందరాజులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)